నమస్తే తెలంగాణ
Telangana Today


# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 19 నవంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# అంతరిక్ష సరిహద్దుల వరకూ.. 'సార్వభౌమాధికారం'

**దేశం సమాఖ్య వ్యవస్థ కలిగి ఉంది. కేంద్ర, రాష్ట్రాలు రాజ్యాంగ పరంగా ఏర్పరిచిన అధికార విభజన సూత్రం ఆధారంగా పనిచేస్తాయి. సమాఖ్య ఏ విధంగా ఏర్పడింది, రాష్ట్రాల ఏర్పాటు పునర్వ్యవస్థీకరణ మొదలైన అంశాలను ఒక భాగంలో ప్రకరణలు 1 నుంచి 4 వరకు ప్రస్తావించారు.**

**ఆ వివరాలు సంక్షిప్తంగా..**




పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

**భారత భూభాగం**(Territory of India)

**ప్రకరణ 1 :** భారత్ (లేదా) ఇండియా అనేది రాష్ట్రాల యూనియన్. ఈ ప్రకరణ ప్రకారం భారత భూభాగం అంటే రాష్ట్రాల సరిహద్దులు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం సమర్థించుకున్న ఇతర భూభాగాలు ఉంటాయి.

- 'భారత భూభాగం' అనే భావన విస్తృతమైనది. భారత సార్వభౌమాధికారం ఏ విధంగా విస్తరించి ఉంటుందో తెలుపుతుంది. భారత సార్వభౌమాధికారం భౌగోళిక ప్రాంతాలకే పరిమితం కాదు.
- భారత సముద్ర ప్రాదేశిక అంశాలు (Territorial Water) 12 నాటికల్ మైల్స్ వరకు, విశిష్ట ఆర్థిక మండళ్లు (Exclusive Economic zones) 200 నాటికల్ మైల్స్ వరకు అలాగే భారత అంతరిక్ష సరిహద్దులకు కూడా సార్వభౌమాధికారం వర్తిస్తుంది.

**భారత యూనియన్** (Union of India)

- ఇందులో రాష్ట్రాలు మాత్రమే ఉంటాయి. రాష్ట్రాలు సమాఖ్యలో అంతర్భాగంగా ఉంటూ నిర్ణీత అధికారాలను కలిగి ఉంటాయి. ఈ పదం కేంద్ర రాష్ట్ర సంబంధాలను సూచిస్తుంది.

**రాష్ట్రాల సమ్మేళనం** (Union of States)

- భారత రాజ్యాంగంలో ఒకటో ప్రకరణలో భారతదేశాన్ని 'రాష్ట్రాల యూనియన్'గా పేర్కొన్నారు. సమాఖ్య (Federation) అనే పదాన్ని ఎక్కడా పేర్కొనలేదు. కెనడా సమాఖ్యను స్ఫూర్తిగా తీసుకుని 'యూనియన్' అనే పదాన్ని రాజ్యాంగంలో చేర్చారు.
- భారత సమాఖ్య అమెరికా వలె రాష్ట్రాల మధ్య ఒప్పందం ద్వారా ఏర్పడలేదు. అలాగే కెనడా వలె ఏకకేంద్ర రాజ్యాంగ సమాఖ్యగా విడగొట్టబడలేదు.
- భారత సమాఖ్య ఒక ప్రత్యేక పద్ధతిలో ఏర్పడింది. కేంద్ర రాష్ట్రాల మధ్య ఒప్పందం లేదు. కాబట్టి రాష్ట్రాల యూనియన్ నుంచి విడిపోలేదు.
- అమెరికా సమాఖ్యలో ప్రారంభంలో రాష్ట్రాలకు కేంద్రం నుంచి విడిపోయే హక్కు ఉండేది. అయితే ఈ హక్కును ఆ తర్వాత రద్దు చేశారు. కాబట్టి భారత సమాఖ్యను 'విచ్ఛిన్నం కాగల రాష్ట్రాల అవిచ్ఛిన్న యూనియన్'గా పేర్కొంటారు. అమెరికాను (Indestructible Union of Indestructible State) గా పేర్కొనవచ్చు.

**ప్రకరణ 2**

- ఈ ప్రకరణ ప్రకారం పార్లమెంటు ఒక చట్టం ద్వారా కొన్ని షరతులతో కొత్త రాష్ట్రాలను చేర్చుకోవచ్చు లేదా ఏర్పాటు చేయవచ్చు. (Admission or establishment of new states) ఈ అధికారం పార్లమెంటుకు సంబంధించినదైనా అంతర్జాతీయ ఒప్పందాలకు లోబడి ఉంటుందని గమనించాలి.

**ప్రకరణ 3**

ఎ) కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం. రెండు (లేదా) ఎక్కువ రాష్ట్రాలను కలిపి నూతన రాష్ట్రంగా (ఆంధ్ర రాష్ట్రం, హైదరాబాద్ కలయికతో ఆంధ్రప్రదేశ్ 1956లో ఏర్పడటం). రాష్ట్రాన్ని విడగొట్టి ఒక కొత్త రాష్ట్రం ఏర్పాటు చేయడం. ఉదాహరణ: 2014 జూన్‌లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం.
బి) రాష్ట్ర విస్తీర్ణాన్ని పెంచవచ్చు
సి) రాష్ట్ర విస్తీర్ణాన్ని తగ్గించవచ్చు
డి) రాష్ట్ర సరిహద్దుల్ని సవరించవచ్చు
ఇ) రాష్ట్రాల పేర్లను మార్చవచ్చు

**ప్రకరణ 2, ప్రకరణ 3 మధ్య ఉన్న తేడా**

- ప్రకరణ 2 అనేది భారత యూనియన్‌లో లేని భూభాగాలకు వర్తిస్తుంది. ప్రకరణ 3 భారత భూభాగంలోని ప్రాంతాలకు వర్తిస్తుంది. ప్రకరణ 2 కొత్త రాష్ట్రాలను భారత యూనియన్‌లోకి కలుపుకోవడానికి సంబంధించింది. కొత్త రాష్ట్రాలకు సంబంధించింది. ప్రకరణ 3 అనేది అప్పటికే అమల్లో ఉన్న రాష్ట్రాలకు పునర్వ్యవస్థీకరణకు సంబంధించినది.

**రాష్ట్రాల ఏర్పాటు – ప్రక్రియ – పద్ధతి**

- ప్రకరణ 3లో అన్ని అంశాలకు ఒక ప్రక్రియ ఉంటుంది.
- పై అంశాలకు సంబంధించి బిల్లును పార్లమెంటులోని ఏ సభలోనైనా ప్రవేశపెట్టడానికి వీలుంది.

**ప్రత్యేక వివరణ**

- అయితే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లులో ఆర్థిక వనరుల పంపకాలు ఉంటే అది స్పెషల్ కేటగిరీ బిల్లు అవుతుంది. అలాంటి సందర్భాల్లో బిల్లు లోక్‌సభలోనే ప్రతిపాదించాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఈ వివాదాన్ని గమనించవచ్చు.
- సంబంధిత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందే ప్రభావితమవుతున్న రాష్ట్ర శాసనసభల అభిప్రాయాన్ని రాష్ట్రపతి కోరతాడు.
- ఆ సంబంధిత రాష్ట్ర శాసనసభ రాష్ట్రపతి సూచించిన నిర్ణీత సమయంలోనే తమ అభిప్రాయాన్ని తెలియచేయాలి.
- రాష్ట్ర శాసనసభలు వ్యక్తీకరించిన అభిప్రాయాలను పార్లమెంటు పరిగణలోకి తీసుకోవచ్చు లేదా తీసుకోకపోవచ్చు.
- (అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో రాష్ట్ర శాసనసభల అంగీకారం తప్పనిసరి)
- ఈ బిల్లును రాష్ట్రపతి పూర్వ అనుమతితోనే ప్రవేశపెట్టాలి.

**గమనిక :** పై షరతులను 1955లో ఐదో రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

**వివరణ**

- 1966లో పంజాబ్ నుంచి హర్యానా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పుడు పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన, విధానసభ సుప్త చేతనావస్థలో ఉండటం వల్ల పునర్ వ్యవస్థీకరణ బిల్లును రాష్ట్ర శాసనసభ అభిప్రాయాన్ని నివేదించలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును శాసనసభ తిరస్కరించింది.
- పార్లమెంటు ఉభయ సభలు సంబంధిత బిల్లును సాధారణ మెజారిటీతో వేర్వేరుగా ఆమోదించాలి. ఉభయసభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే సంయుక్త సమావేశానికి ఆస్కారం లేదు. బిల్లు వీగిపోతుంది.
- రాష్ట్రపతి బిల్లును తప్పనిసరిగా ఆమోదించాలి. పునఃపరిశీలనకు అవకాశం లేదు.
- రాష్ట్రపతి ఆమోదం తెలిపితే బిల్లు చట్టంగా మారుతుంది. దీనితో ప్రక్రియ పూర్తి అవుతుంది.
- కొత్త రాష్ట్రం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనేది కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది. దీన్నే 'అపాయింటెడ్ డేట్' అంటారు.

**ప్రకరణ 4**

- రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ తరువాత సంభవించే తదుపరి పరిణామాల గురించి వివరిస్తుంది. ఉదాహరణకు ప్రత్యేక హోదా, సదుపాయాలు, మినహాయింపులు మొదలైన వాటిపై పార్లమెంటు చట్టాలు చేయవచ్చు. ప్రకరణ 2, 3 ప్రకారం ఏదైనా సవరణ చేసినప్పుడు 1, 4 షెడ్యూల్‌లో పేర్కొన్న అంశాలను కూడా తదనుగుణంగా మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం పార్లమెంటు కొత్త చట్టం చేయాల్సిన అవసరం లేదు. ప్రకరణ 2, 3 ప్రకారం ఏ సవరణ చేసినా తదనుగుణంగా 1, 4 షెడ్యూల్‌లోని అంశాలు కూడా మార్పునకు గురవుతాయి.

**ప్రత్యేక వివరణ**

- ప్రకరణ 2, 3 ప్రకారం ఏ సవరణ చేసినా దాన్ని రాజ్యాంగ సవరణగా పరిగణించరు. కారణం సాధారణ మెజారిటీని పాటించడమే. ఈ అంశాన్ని ప్రకరణ 4 (2)లో స్పష్టంగా పేర్కొన్నారు. అంటే రాష్ట్రాల ఏర్పాటుకు, పునర్ వ్యవస్థీకరణకు ఇతర అంశాలకు రాజ్యాంగ సవరణ తప్పనిసరి కాదు.

**భాషా ప్రయుక్త రాష్ట్రాలు – రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే సమయానికి రెండు రకాలైన రాజకీయ భాగాలు ఉండేవి.

1. నేరుగా బ్రిటిష్ నియంత్రణలో ఉన్నవి
2. బ్రిటిష్ సార్వభౌమాధికారం కింద పనిచేసే సంస్థానాలు (స్వదేశీ సంస్థానాలు)

- ఆనాటికి దేశంలో 552 సంస్థానాలు ఉండేవి. బ్రిటిష్ వారు ప్రకటించిన విలీన ఒప్పందం ప్రకారం 549 స్వదేశీ సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనం అయ్యాయి.
- కానీ హైదరాబాద్, జునాగఢ్, కశ్మీర్, విలీనాన్ని వ్యతిరేకించాయి. తరువాత కాలంలో కశ్మీర్ భారత్‌లో విలీన ఒప్పందం ద్వారా అంతర్భాగం అయ్యింది.
- జునాగఢ్ ప్రజాభిప్రాయం ద్వారా భారత్‌లో విలీనమయింది. ఆ విధంగా ప్రజాభిప్రాయం ద్వారా కలిసిన మొదటి, చివరి సంస్థానం ఇదే. హైదరాబాద్ 1948, సెప్టెంబర్ 17న 'ఆపరేషన్ పోలో' అనే పోలీసు చర్య (లేదా సైనిక చర్య) ద్వారా బలవంతంగా విలీనం చేశారు.
- 1950 నాటికి రాజ్యాంగం ప్రకారం నాలుగు రకాలైన రాష్ట్రాలు అమల్లో ఉండేవి. వీటిని పార్ట్ –ఎ, పార్ట్ –బి, పార్ట్ –సి, పార్ట్ –డి గా వర్గీకరించారు. పార్ట్ –ఎ లో బ్రిటిష్ పాలిత గవర్నర్ ప్రావిన్స్‌లు ఉండేవి. వీటి సంఖ్య 9. పార్ట్ –బి లో శాసనసభ కలిగిన స్వదేశీ సంస్థానాలు ఉండేవి. వీటి సంఖ్య 9. పార్ట్ –సి లో చీఫ్ కమిషనర్ ప్రాంతాలు ఉండేవి. వీటి సంఖ్య 10. పార్ట్ –డి లో అండమాన్ నికోబార్ దీవులు ఉండేవి.

**రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ – ఫజల్ అలీ కమిషన్**
States Reorganisation Commission (SRC)

- భాషా ప్రయుక్త ప్రాతిపదికన ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కావడంతో దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా భాషా ప్రాతిపదికపైన రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ గట్టిగా ప్రస్తావించబడింది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఫజల్ అలీ (నాటి ఒరిస్సా గవర్నర్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి) నాయకత్వంలో ఇద్దరు సభ్యులతో (కె.ఎం.ఫణిక్కర్, హెచ్.ఎం. కుంజ్రు) రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిషన్ నియమించింది. ఈ కమిషన్ 1955, అక్టోబర్‌లో నివేదికను సమర్పించింది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును సమర్థించినా 'ఒకే భాష ఒకే రాష్ట్రం' అనే డిమాండ్‌ను తిరస్కరించింది. కింది ప్రతిపాదనలు చేసింది.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను, రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి.
- భాష, సాంస్కృతికపరమైన సజాతీయత ఉండాలి.
- ఆర్థిక పరిపాలనాపరమైన అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.
- జాతీయాభివృద్ధితో పాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.
- దీనికనుగుణంగా 1956లో పార్లమెంటు రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టాన్ని,7వ రాజ్యాంగ సవరణను చేసి, అంతకు ముందు ఉన్న పార్ట్–ఎ, పార్ట్ –బి, పార్ట్ –సి, అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించింది. తత్ఫలితంగా 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చింది.

**సామాజిక ఆశయాలు**

- ప్రవేశికలో కొన్ని ఉదాత్తమైన ఆశయాలను పొందుపరిచారు. ఈ రాజ్యాంగం ద్వారా వాటిని సాకారం చేసుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు.

**న్యాయం**

- న్యాయం అంటే ఒక సర్వోన్నతమైన సమతా భావన. అసమానతలు, వివక్ష లేని ఆదర్శ సమాజాన్ని నిర్మించడం. మూడు రకాలైన న్యాయాలను ప్రస్తావించారు.

**రాజకీయ న్యాయం**

- రాజ్య కార్యకలాపాల్లో పౌరులందరు ఎలాంటి వివక్ష లేకుండా పాల్గొనవచ్చు. సార్వజనీన ఓటు హక్కు, పోటీ చేసే హక్కు విజ్ఞాపన హక్కు మొదలైన రాజకీయ న్యాయ సాధనకు ప్రాతిపదికలుగా పేర్కొనవచ్చు.

**సామాజిక న్యాయం**

- సమాజంలో పౌరులందరు సమానులే. జాతి, మత, కుల, లింగ, పుట్టుక అనే తేడాలు లేకుండా అందరికీ సమాన హోదాను, గౌరవాన్ని కల్పించడం.
- అన్ని రకాల సామాజిక వివక్షను రద్దు చేయడం. సామాజికంగా వెనుకబడిన వర్గాలు, కులాలు, తెగల అభ్యున్నతికి కృషి చేయడం.

**ఆర్థిక న్యాయం**

- ఆర్థిక అంతరాలను తగ్గించడం, సంపద ఉత్పత్తి, పంపిణీ, వృత్తి ఉద్యోగాల్లో అందరికీ సమాన అవకాశాలు, పేదరిక నిర్మూలన, ఆకలి నుంచి విముక్తులను చేయడం.
- జీవితాన్ని జీవించేందుకు అనువుగా మార్చడం. సామాజిక, ఆర్థిక న్యాయ సమన్వయాన్ని వితరణశీల న్యాయం అంటారు.

**ఉన్నత ఆదర్శాలు**

**స్వేచ్ఛ:** నిజమైన ప్రజాస్వామ్య రాజ్య స్థాపనకు, ఉదాత్త నాగరిక సామాజిక జీవనానికి స్వేచ్ఛాయుత వాతావరణం అనివార్యం.

- స్వేచ్ఛ అంటే నిర్హేతుకమైన పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం.
- ప్రతి పౌరునికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో, ఆరాధనలో స్వేచ్ఛ ఉండి తీరాలి. ఉదా: మత స్వేచ్ఛ అనేది లౌకిక రాజ్య స్థాపనకు పునాది.

**సమానత్వం**

- ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ఆదర్శం సమానత్వం. సమానత్వం అంటే అన్ని రకాల అసమానతలను, వివక్షను రద్దు చేసి ప్రతి వ్యక్తి తాను పూర్తిగా వికాస పరుచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడం.

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### నేషనల్ హైవేస్‌లో...

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** జనరల్ మేనేజర్ (టెక్నికల్)
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 17
- **వెబ్‌సైట్:** www.nhai.gov.in

### ఎస్‌టీపీఐలో...

**ప్రభుత్వ రంగ సంస్థ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** మెంబర్ టెక్నికల్ స్టాఫ్(సైంటిస్ట్), సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 30
- **వెబ్‌సైట్:** https://stpi.in

### సీసీఐలో...

**కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 61
- **పోస్టులు:** ఆఫీస్ స్టాఫ్
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** నవంబర్ 23
- **వెబ్‌సైట్:** https://cotcorp.org.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- కరెంట్ అఫైర్స్, సోషల్‌స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# తెలంగాణలో సుసంపన్నమైన హస్తకళలకు పేరుగాంచిన జిల్లా?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

**తెలంగాణ ఉద్యమ చరిత్ర**

**నవంబర్ 14 తరువాయి**



**27. 1952 ముల్కీ ఉద్యమం గురించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. విద్యార్థి జేఏసీకి కన్వీనర్‌గా బుచ్చయ్య ఎన్నికయ్యారు
బి. 1952, జూలై 26న హయగ్రీవా చారి నాయకత్వంలో వేలాది మంది విద్యార్థులు ర్యాలీ చేపట్టారు
సి. 1952, సెప్టెంబర్ 3న సిటీ కాలేజ్ దగ్గర జరిగిన కాల్పుల్లో నలుగురు విద్యార్థులు చనిపోయారు
డి. మొదట ఈ ఉద్యమం ఖమ్మంలో ప్రారంభమైంది
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**28. కింది వారిలో క్విట్ తెలంగాణ అనే నినాదం ఇచ్చిన వారు?**
ఎ. రావాడ సత్యనారాయణ
బి. సదాలక్ష్మి సి. శ్రీధర్ రెడ్డి
డి. మల్లికార్జున
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవారందరూ

**29. నోట్ ఆన్ సేఫ్‌గార్డ్ పెద్దమనుషుల ఒప్పందానికి చేసిన ముఖ్య సవరణ?**
1) ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల విలీనం తర్వాత ఏర్పడే రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అని మార్చింది
2) ప్రాంతీయ మండలిని ప్రాంతీయ స్థాయి సంఘంగా మార్చి అధికారాలను కుదించింది
3) తెలంగాణకు ప్రత్యేక కాంగ్రెస్ కమిటీ అవసరం లేదన్నది
4) ఏం మార్పు చేయలేదు

**30. హైదరాబాద్‌లోని క్లాక్ టవర్‌లకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ 1. 1903
బి. ఫతే మైదాన్ క్లాక్ టవర్ 2. 1892
సి. సికింద్రాబాద్ క్లాక్ టవర్ 3. 1865
డి. మహబూబ్ చౌక్ క్లాక్ టవర్ 4. 1860
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–2, బి–3, సి–1, డి–4
3) ఎ–3, బి–1, సి–4, డి–2
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**31. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. ఉస్మానియా విశ్వవిద్యాలయం దక్షిణ భారతదేశంలో మూడో విశ్వవిద్యాలయం
బి. ఉస్మానియా విశ్వవిద్యాలయం భారతదేశంలో ఏడో విశ్వవిద్యాలయం
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**32. కింది వాక్యాల్లో సరైన జతను గుర్తించండి.**
1) లక్నవరం చెరువు– ములుగు జిల్లా
2) లకారం చెరువు – వికారాబాద్ జిల్లా
3) లక్నపూర్ రిజర్వాయిర్ – ఖమ్మం జిల్లా
4) పాకాల చెరువు– హనుమకొండ జిల్లా

**33. రంజాన్ పండుగకు సంబంధించి కింద వాటిని సరిగా జతపరచండి.**
ఎ. ఇఫ్తార్ 1. కుటుంబ సభ్యుల పేరిట దానం ఇవ్వడం
బి. జకాత్ 2. ఉపవాస దీక్ష ప్రారంభించడం
సి. ఫిత్రా 3. ఉపవాస దీక్షను ముగించడం
డి. సహరి 4. సంపాదనలో 2.5 శాతం దానం ఇవ్వాలి
1) ఎ–3, బి–4, సి–1, డి–2
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–2, బి–3, సి–4, డి–1
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**34. ఈఖిలి అనే పట్టణం ప్రస్తుత పేరు?**
1) సుల్తానాబాద్ 2) జహీరాబాద్
3) హుజూరాబాద్
4) మహబూబాబాద్

**35. నిజాం కాలం నాటి కట్టడాలను, వాటి నిర్మాతలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. బషీర్ బాగ్ ప్యాలెస్ 1. నవాబ్ సఫ్దర్ జంగ్
బి. హిల్ ఫోర్ట్ ప్యాలెస్ 2. అస్మాన్ జా
సి. బెల్లా విస్టా 3. ముస్లి హుద్దీన్
డి. ఇర్రమ్ మంజిల్ 4. సర్ నిజామత్ జంగ్
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–2, సి–4, డి–1
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–2, బి–4, సి–3, డి–1

**36. సికింద్రాబాద్‌లోని మౌలాలి దర్గా కింది వారిలో ఎవరి పుణ్యక్షేత్రం?**
1) హద్రమత్ అరబ్బులు
2) సిద్ది ముసల్మాన్‌లు
3) సున్నీ ముసల్మాన్‌లు
4) షియా ముసల్మాన్‌లు

**37. 'యక్షగానం' అనేది?**
1) శాస్త్రీయ నృత్యం
2) సంగీత వాయిద్యం
3) నాటక కళారూపం
4) కర్ణాటక సంగీతంలో ఒక ప్రత్యేక రాగం

**38. బతుకమ్మ పండుగ 9 రోజులు జరుపుకొంటారు. ప్రతిరోజుకు ఒక ప్రత్యేక పేరు ఉంది. చివరి 4 రోజుల పేర్లను క్రమ పద్ధతిలో తెలపండి.**
ఎ. సద్దుల బతుకమ్మ
బి. వేపకాయల బతుకమ్మ
సి. అలిగిన బతుకమ్మ
డి. వెన్న ముద్దల బతుకమ్మ
1) ఎ, బి, సి, డి 2) సి, బి, డి, ఎ
3) డి, బి, ఎ, సి 4) ఎ, డి, సి, బి

**39. తెలంగాణ రాష్ట్రంలో బాల బ్రహ్మేశ్వర దేవాలయం నెలకొని ఉన్న ప్రాంతం?**
1) కాళేశ్వరం – జయశంకర్ భూపాలపల్లి జిల్లా
2) అలంపూర్ – జోగులాంబ గద్వాల జిల్లా
3) కొలనుపాక – యాదాద్రి భువనగిరి జిల్లా
4) కీసర – మేడ్చల్ జిల్లా

**40. 'కోడెను కట్టు' సంప్రదాయం తెలంగాణలోని ఏ దేవాలయంలో ఉంది?**
1) వీరభద్ర దేవాలయం – కురవి
2) లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం – యాదాద్రి
3) సోమేశ్వర దేవాలయం – పాలకుర్తి
4) రాజరాజేశ్వర దేవాలయం – వేములవాడ

**41. దేశంలోనే అరుదైన 'గోదాదేవి ఆలయం' కింది ప్రదేశాల్లో ఎక్కడ ఉంది?**
1) విభజన పూర్వం మెదక్ జిల్లా – గజ్వేల్‌లో
2) విభజన పూర్వం రంగారెడ్డి జిల్లా – ఏదులాబాద్‌లో
3) విభజన పూర్వం ఖమ్మం జిల్లా – సత్తుపల్లిలో
4) విభజన పూర్వం నల్లగొండ జిల్లా పానగల్లులో

**42. కింది అంశాలను పరిశీలించి సరైనదాన్ని గుర్తించండి.**
ఎ. చేర్యాల అద్భుతమైన నకాషికి పేరు
బి. పెంబర్తి మెటల్‌పై చేసే అనేక కళాకృతులకు (హీట్ మెటల్ ఆర్ట్) పేరు
సి. నిర్మల్ సుసంపన్నమైన హస్తకళలకు పేరు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

**43. తెలంగాణలో దసరా పండుగతో సంబంధం కలిగినది కింది వాటిలో ఏవి?**
1) మర్రి ఆకులు, మోదుగు ఆకులు
2) జమ్మి ఆకులు, వరి కాండాలు
3) జమ్మి ఆకులు, జొన్న కొమ్మలు
4) మర్రి ఆకులు, మోదుగు ఆకులు

**44. తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ. రామలింగేశ్వర దేవాలయం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాలంపేటలో ఉంది
బి. లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహం ఉన్న లింబాద్రిగుట్ట దేవాలయం నిజామాబాద్ జిల్లాలోని భీంగల్‌కు సమీపంలో ఉంది
1) ఎ 2) బి 3) ఎ, బి
4) పైరెండూ సరైనవి కావు

**45. నిజాం పాలనకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. అక్బర్ నావిస్ 1. పోస్ట్‌మ్యాన్
బి. హర్కారా 2. పన్నులు వసూలు చేసేవాడు
సి. కుఫియ నావిస్ 3. వార్త లేఖకులు
డి. మాఫ దార్ 4. గూఢచారులు
1) ఎ–3, బి–1, సి–4, డి–2
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–2, బి–3, సి–1, డి–4
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**46. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. తెలంగాణ మాండలికంలో రచనలు చేసిన తొలి కవయిత్రి మాదిరెడ్డి సులోచన
బి. ఈమె 'తరం మారింది' పుస్తకాన్ని పూర్తిగా తెలంగాణ మాండలికంలో రచించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**47. తెలంగాణ మాండలికంలో కింది వాక్యాలకు అర్థాలను జతపరచండి.**
ఎ. ఐరేండ్లు 1. కూలీ
బి. కైకిలి 2. ధర తక్కువ
సి. అగ్గువ 3. పెద్దకుండ
డి. కాగు 4. పెండ్లి సమయంలో కుమ్మరి వారి ఇంటి నుంచి తెచ్చే కుండలు
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–4, సి–2, డి–1
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–4, బి–1, సి–2, డి–3

**48. 'జమిడిక' అనే పదానికి తెలంగాణలో ఉన్న అర్థం ఏంటి?**
1) వంట కోసం ఉపయోగించే ప్రత్యేకమైన రాయి
2) ఒక రకమైన సంగీత పరికరం
3) పక్షులను వేటాడటానికి ఉపయోగించే పరికరం
4) చెప్పులు కుట్టడానికి ఉపయోగించే పరికరం


**49. కింది వాటిని జతపరచండి.**
ఎ. పాఠశాల ప్రార్థన సమయ ప్రతిజ్ఞ 1. ఎక్కా యాదగిరిరావు
బి. సలాం హైదరాబాద్ 2. పైడిమర్రి వెంకట సుబ్బారావు
సి. తెలంగాణ అమరవీరుల స్థూపం 3. బైరోజు వెంకట రమణాచారి
డి. తెలంగాణ తల్లి 4. పరవస్తు లోకేశ్వర్
1) ఎ–2, బి–4, సి–1, డి–3
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–3, బి–2, సి–4, డి–1
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**50. కింది వాటిలో జీ రామిరెడ్డి గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. రామిరెడ్డి కరీంనగర్ జిల్లా మైలారం గ్రామవాసి
బి. యూజీసీకి చైర్మన్‌గా పనిచేస్తూ ఎన్‌ఏఏసీ ను ఏర్పాటు చేశారు
సి. ఉస్మానియా, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలకు వైస్ చాన్స్‌లర్‌గా పనిచేశారు
1) ఎ 2) బి
3) సి 4) పైవన్నీ సరైనవే

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 26.1 | 27.1 | 28.3 | 29.2 |
| 30.3 | 31.3 | 32.1 | 33.1 |
| 34.2 | 35.4 | 36.4 | 37.3 |
| 38.2 | 39.2 | 40.4 | 41.2 |
| 42.4 | 43.3 | 44.3 | 45.1 |
| 46.3 | 47.4 | 48.2 | 49.1 |
| 50.4 | | | |

**డా.మంతెన రవికుమార్**
**విషయనిపుణులు**
**ఆలూర్,నిజామాబాద్**



## రాష్ట్రపతి సంబోధనలో మార్పు



భారతదేశంలో బ్రిటిష్ వలసవాద యుగంలో వాడిన "His Excellency" అనే పదాన్ని రాష్ట్రపతి ముందుగాని, గవర్నర్ల పేర్ల ముందుగాని వాడవద్దని 2012లో ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా పనిచేస్తున్నప్పుడు సవరణ చేశారు. ఇండియాలో, ఇతర కామన్‌వెల్త్ దేశాల్లో "His Excellency" కి బదులు "Honourable" అనే పదాన్ని వాడలి. ఇండియాకు బయట అంతర్జాతీయ వేదికలపైన, "His Excellency" అనే పదాన్ని అనే పదాన్ని వాడాలి. హిందీలో మహామహిన్‌కు బదులు రాష్ట్రపతి మహోదయ్ అనే పదాన్ని వాడాలి.